Sakshi                    Dt 26/04/18.

# ‘పీపీపీలో మల్టీ లెవల్ కారు పార్కింగ్ కాంప్లెక్స్‌లు’



సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ) పద్ధతిలో నగరంలో మల్టీ లెవల్ కారు పార్కింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్ అన్నారు. మెట్రో రైలు భవన్‌లో వివిధ ప్రభుత్వ అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మల్టీ లెవల్ కారు పార్కింగ్ ఏర్పాటుకు సంబంధించి అందుబాటులో ఉన్న ప్లాట్ల వివరాలతో కూడిన ప్రతిపాదనలు తీసుకరావాలని కోరారు. త్వరలోనే రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ తీసుకొంస్తున్నామని, మల్టీ లెవల్ కారు పార్కింగ్ కాంప్లెక్స్‌ల ప్రాజెక్టుకు హెచ్‌ఎంఆర్‌ఎల్ సమన్వయం చేస్తుందని తెలిపారు. తెలంగాణ పోలీసు డిపార్ట్‌మెంట్ అనుసంధానం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ పార్కింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో భాగమని వివరించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంఆర్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, అడిషనల్ డీజీపీ (శాంతి భద్రతలు) జితేందర్, ఇతర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.